క్లుప్తంగా

సుపరిపాలనకు పట్టం కట్టండి



కొండవాలు ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కంపా హనోకు

తాటిచెట్లపాలెం: భీమిలి నియోజకవర్గ ప్రజలకు మరోసారి మంచి చేయడానికి గెలుపే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని వైఎస్సార్‌సీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని కోరారు. భీమిలి జోన్ పరిధి 45వ వార్డు సత్యసాయినగర్, వరాహగిరి కాలనీ-1, 2, గణేష్‌నగర్ తదితర కొండవాలు ప్రాంతాల్లో ఆదివారం కార్పొరేటర్ కంపా హనోకు, పార్టీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, ఆయా కాలనీల నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జై జగన్.. జై అవంతి అంటూ మహిళలు మంగళ హారతులతో జేజేలు పలికారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించుకోవాలని ముత్తంశెట్టి పిలుపునిచ్చారు. జగనన్న ఆశీర్వాదంతో ఈ ప్రాంతాల్లో సుమారు రూ.1.68 కోట్లతో అభివృద్ధి పనులు చేయించగలిగానన్నారు. స్థానిక నాయకులు కారుకొండ రాజు యాదవ్, సింగంపల్లి బాబూరావు, నానిబాబు, హరిపట్నాయక్, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పాల్గొన్నారు.

'ఫ్యాన్'కు ఓటేద్దాం.. కె.కె.రాజును గెలిపిద్దాం



గణేష్‌నగర్‌లో కరపత్రాలు అందిస్తున్న కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ తదితరులు

సీతంపేట: వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం.. కె.కె.రాజును ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిద్దామంటూ 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో ఆదివారం సీతంపేట గణేష్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో కె.కె.రాజు సహకారంతో వార్డులో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి, కరపత్రాలు పంచారు. అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిన ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి ఓటు వేసి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దామని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.వి.రమణి, నవీన్, బుజ్జి, మండల కన్వీనర్ మురళీకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్లు సానబోయిన సురేష్, వెంపటాపు నూకరాజు, పోతిబంతి హరికృష్ణ, లక్ష్మణ్‌బాబు, గోవిందమ్మ, జయ, పద్మ, బాబు, బొమ్మాళి రవి, శేఖర్, యూత్ ప్రెసిడెంట్ సన్నీ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

విస్తృతంగా ప్రచారం



49వ వార్డులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ అల్లు శంకరరావు

మద్దిపాలెం: జీవీఎంసీ 49వ వార్డు సత్యానగర్-1లో ఆదివారం డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ అల్లు శంకరరావు వార్డు నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అల్లు శంకరరావు విజ్ఞప్తి చేశారు. కె.కె.రాజు చొరవతోనే వార్డు అభివృద్ధి చెందిందన్నారు.

రైల్వేస్టేషన్‌లో మద్యం బాటిళ్లు స్వాధీనం

తాటిచెట్లపాలెం: విశాఖ గవర్నమెంట్ రైల్వే పోలీసులు ఆదివారం రైల్వేస్టేషన్‌లో మద్యం సీసాలు కలిగిన బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాలిలా.. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది విశాఖ రైల్వేస్టేషన్‌లో నినిఖీలు చేస్తుండగా.. ఒకటో నంబర్ ప్లాట్‌ఫారంపై గుర్తు తెలియని వ్యక్తులు పోలీసుల రాకను గమనించి తమ బ్యాగ్‌ను వదిలేసి పరారయ్యారు. జీఆర్పీ సిబ్బంది ఈ బ్యాగును తనిఖీ చేయగా.. సుమారు రూ.7 వేలు విలువైన 12 మద్యం బాటిళ్లు ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.భాస్కరరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



25వ వార్డులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ తదితరులు



46వ వార్డులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్



డీసీఐ ప్రధాన కార్యాలయంలో అంబేడ్కర్‌కు నివాళుర్పిస్తున్న డైరెక్టర్ మోహన్‌రావు, సంస్థ అధికారులు



అంబేడ్కర్ ఉద్యానవనంలో మాట్లాడుతున్న వీపీఏ ట్రాఫిక్ మేనేజర్ ప్రసాదరావు



బిర్లా జంక్షన్‌లో జై భీమ్ నినాదాలు చేస్తున్న కె.కె.రాజు, చొక్కాకుల, వావిలపల్లి

అంబేడ్కర్ స్ఫూర్తితో జగన్ పాలన



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు, చొక్కాకుల వెంకటరావు, కటుమూరి సతీష్ తదితరులు

- పేదల సంక్షేమం కోసం అనేక పథకాల అమలు
- వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు
- వాడవాడలా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు

సీతమ్మధార: దళితుల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. వెనుకబడిన వర్గాలు, పేదల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం నియోజకవర్గంలో వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ ఉత్తర కార్యాలయంలో కె.కె.రాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్ కె.వి.ఎన్.శశికళ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వసంతల అప్పారావు, పి.సునీత, ఎం.లక్ష్మి, అమర్‌రెడ్డి, సీనియర్ నాయకులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక భారతదేశ మెస్సీయ అంబేడ్కర్

డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆధునిక భారతదేశపు మెస్సీయ అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ డా.ఎస్.మోహన్‌రావు అభివర్ణించారు. సీతమ్మధారలోని డీసీఐ ప్రధాన కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నేటి తరం యువత, పిల్లలకు బాబాసాహెబ్ రోల్ మోడల్ అని అన్నారు. అంబేడ్కర్ జీవితం, కాలాలపై ప్రసంగించడానికి వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానించారు. డీసీఐ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రదర్శనకారులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీసీఐఎల్ ఎండీ సీఈవో కెప్టెన్ ఎస్.దివాకర్, అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డు సీతంపేట హరిజన వీధిలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవిరాజు, సానబోయిన సురేష్, బుజ్జి, నవీన్, జోరీగల గణేష్, కనకరాజు, భూషణ్, నాగు, పవన్, వెంకటేష్, రెడ్డి పాల్గొన్నారు.

దళితుల ఆశాజ్యోతి

కంచరపాలెం: జీవీఎంసీ 46వ వార్డు సంజీవయ్య కాలనీలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దళిత-అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ సేవలను ఆయన కొనియాడారు. జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, ఈశ్వరరావు, శ్రీను, దూది నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

➡ 47వ వార్డులోని కంచరపాలెం రాంజీ ఎస్టేట్‌లో రాంజీ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సుమారు 3 వేల మందికి అన్నదానం చేసినట్లు సంఘ సభ్యులు తెలిపారు.

➡ స్లీపర్ కాలనీలో హరిజన రెల్లి సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అంబేడ్కర్ విగ్రహానికి కె.కె.రాజు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్ కామేశ్వరి, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

➡ 55వ వార్డు కంచరపాలెం ధర్మానగర్‌లో అంబేడ్కర్ గ్రంథాలయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అంబేడ్కర్ విగ్రహానికి ముఖ్య అతిథి కె.కె.రాజు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్పొరేటర్ కె.వి.ఎన్.శశికళ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

➡ కంచరపాలెం అశోక్‌నగర్ బౌద్ధాలయంలో ఆంధ్రా బౌద్ధ సమాజం ప్రధాన కార్యదర్శి కె.రాజుగణేష్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, చీరలు పంపిణీ చేశారు. భీమారావు, ఎ.ఎం.ఫ్రెడ్డీ, సిహెచ్.బాబూరావు, సూరి, జి.రాజు, పరిమళ, సత్య, గోవింద్ పాల్గొన్నారు.

➡ 48వ వార్డులోని బర్మాక్యాంప్‌లో దళిత సంక్షేమ సమతా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కర్రి రామారెడ్డి ప్రారంభించారు. అంబేడ్కర్ ఆశయాలు ఎంతో గొప్పవని ఆయన కొనియాడారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

దళిత సేన నివాళి

అంటరానితనం, కుల నిర్మూలన కోసం అంబేడ్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని దళిత సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు అన్నారు. ఊర్వశి కూడలిలోని దళిత సేన కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. కామేశ్వరరావు, సీతారాం, మల్లికార్జునరావు, పట్నాల ఝాన్సీ, గొల్లమాల మీనా తదితరులు పాల్గొన్నారు.

మహోన్నతుడు అంబేడ్కర్

తాటిచెట్లపాలెం: ప్రపంచ మేధావులు మెచ్చిన మహోన్నతుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని విశాఖపట్నం పోర్టు అథారిటీ ట్రాఫిక్ మేనేజర్ జి.ఆర్.వి.ప్రసాదరావు కొనియాడారు. కైలాసపురం డీఎల్‌బీ కల్యాణ మండపం ఎదురుగా గల అంబేడ్కర్ ఉద్యానవనంలో కార్గో హ్యాండ్లింగ్ డివిజన్(సీహెచ్‌డీ) ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన ప్రసంగించారు. డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ అవతారం నాయుడు మాట్లాడుతూ నిరంతర పోరాటాలతో అలుపెరుగని కృషితో సామాజిక న్యాయాన్ని సాధించిన ప్రత్యక్ష దైవం అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అతిథులను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మచ్చ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి.లింగమూర్తి, ఉపాధ్యక్షులు బి.బి.పడాల్, పి.సత్తిబాబు, వి.బాలాజి, ఎస్.శంకరరావు, రాము, రామకృష్ణ, సిహెచ్.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

➡ 45వ వార్డు భీమిలి నియోజకవర్గ పరిధి సత్యసాయినగర్ కొండవాలు ప్రాంతాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, కాలనీల నాయకులు రాజు యాదవ్, బాబూరావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జై భీమ్ నినాదాలు

మద్దిపాలెం: జీవీఎంసీ 50వ వార్డు బిర్లా జంక్షన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు, ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై భీం అంటూ నినాదాలు చేశారు.

➡ జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్-1, మహత్ కాలనీల్లో అంబేడ్కర్ విగ్రహం, చిత్రపటానికి కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యను వ్యాప్తి చేయడం, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యంగా అంబేడ్కర్ ఒక సంఘాన్ని ప్రారంభించారన్నారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, బి.తిరుమలరావు, ఎం.దమయంతి, శ్యామ్, గణేష్, చంద్రశేఖర్ రెడ్డి, వై.వరలక్ష్మి, కె.వరహాలరాజు, రాణి, రత్నం, లత, ధర్మవతి, అప్పలరాజు, రమణ, వెంకటరమణ, పైడిరాజు పాల్గొన్నారు.



గాంధీనగర్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ తదితరులు



మురళీనగర్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వనితా వాకర్స్ క్లబ్ సభ్యులు

సమసమాజ స్థాపనకు కృషి

మురళీనగర్: సమసమాజ స్థాపనకు అంబేడ్కర్ ఎనలేని కృషి చేశారని వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు పి.ప్రభావతి అన్నారు. మురళీనగర్‌లో క్లబ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ ఉపాధ్యక్షురాలు పి.మహాలక్ష్మి, ఎం.జయ పాల్గొన్నారు.

➡ దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలు మరువలేనివని మురళీనగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి అన్నారు. మురళీనగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ పార్కులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అదనపు కార్యదర్శి ఆర్.సత్యనాథం, 101 ఎలక్ట్ గవర్నర్ కె.ద్వారకానాథ్, ఎ.నూకరాజు, సభ్యులు టి.వి.రమణ, పూర్వాధ్యక్షులు ఎన్.బుచ్చయ్య, సిహెచ్.కృష్ణమూర్తి, కేజీ కృష్ణారావు, కోశాధికారి జె.కూర్మారావు, జాలీ వాకర్ ఎస్.ప్రకాశరావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్ ప్రసాదరావు పాల్గొన్నారు.

జగనన్న క్షేమం కోసం ప్రత్యేక పూజలు

తాటిచెట్లపాలెం: విజయవాడ మేమంతా సిద్ధం సభలో శనివారం రాత్రి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాయి దాడిని ఖండిస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, యాత్ర నిరాటంకంగా ముందుకు సాగేందుకు భగవంతుడు ఆశీస్సులందజేయాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. 45వ వార్డు తాటిచెట్లపాలెం జాతీయ రహదారి పక్కన గల సుందర అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో కలిసి 108 కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అనంతరం పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ పక్కన గల లూర్దు మాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

సీఎం జగన్‌పై దాడి దుర్మార్గం: కె.కె.రాజు

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ మేమంతా సిద్ధం బస్సు యాత్ర, సిద్ధం సభలు విజయవంతం కావడంతో ప్రత్యర్థులు ఓర్వలేక ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు, దాడులు చేసినా ఆ భగవంతుడు ఎల్లప్పుడూ జగనన్నతోనే ఉంటారన్నారు. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల అభిమానంతో దాడి ఘటనలో ముఖ్యమంత్రి జగన్ స్వల్ప గాయాలతో బయటపడ్డారని ఇది దుర్మార్గమైన, హేయమైన చర్యని పేర్కొన్నారు. వైఎస్ జగన్ నేర్పిన క్రమశిక్షణతో తామంతా ఓర్పుగా ఉన్నామని, అదే క్రమశిక్షణ, కసితో పనిచేసి ఆయననే మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వీకేపీసీపీఐఆర్ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోకు, పార్టీ వార్డు అధ్యక్షులు పైడి రమణ, కేపీ రత్నాకర్, దుప్పల పూడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సేనాపతి అప్పారవు, బొడ్డేటి గంగామహేష్, బి.గోవింద్, అమర్‌రెడ్డి, హరి పట్నాయక్, వసంతల అప్పారావు, ఎం.సునీల్, ప్రసాద్, ఎం.లక్ష్మి, ఆదిలక్ష్మి, రమణమ్మ, సురేష్, నానిబాబు, దుర్గ, నాయుడు, సన్ని, నాగరాజు, పార్టీ శ్రేణులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లూర్దు మాత చర్చిలో ప్రార్థనలు చేస్తున్న కె.కె.రాజు, పార్టీ శ్రేణులు



సుందర అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కె.కె.రాజు, చొక్కాకుల వెంకటరావు, కంపా హనోకు

రజకులకు అండగా ఉంటా..



రజకుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు



శెట్టిబలిజ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కె.కె.రాజు

- వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

సీతంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశామని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. 26వ వార్డు రామకృష్ణానగర్ శంకువానిపాలెంలో ఆదివారం నిర్వహించిన రజకుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. రజకుల సమస్యలన్నీ పరిష్కరిస్తానని, ఎళ్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. రజకుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమం కోసం సీఎం జగన్ పాటుపడ్డారన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించి కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా నాణ్యమైన విద్యను అందించారన్నారు. 26వ వార్డులో రూ.2 కోట్లతో జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను స్మార్ట్ స్కూల్‌గా అభివృద్ధి చేశామని చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నారాయణ విద్యా సంస్థలకే ప్రాధాన్యమిచ్చారని, ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

15 వేల మంది స్థానికులకు ఉపాధి..

సీఎం వైఎస్ జగన్ సహకారంతో ఉత్తర నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టినట్లు కె.కె.రాజు తెలిపారు. ఇనార్బిట్ మాల్, రహేజా ఐటీ టవర్, కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ ప్రాజెక్టులు పూర్తయితే 15 వేల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. స్థానికులకే తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన విష్ణుకుమార్‌రాజు ఎన్నడూ ప్రజలను పట్టించుకోలేదని, ఎన్నికలు వస్తే బయటకు వస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కష్టనష్టాల్లో అండగా ఉండే సేవకుడిగా తనను గుర్తించి, ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కె.కె.రాజు కోరారు. వీకేపీసీపీఐఆర్ చైర్మన్, ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, జేసీఎస్ కన్వీనర్ బులుసు జగదీష్, అనురాగ్, బొడ్డేటి కిరణ్, ఎం.సునీల్, పాండవ శ్రీను, శేషు, హరికృష్ణ, ప్రకాష్, విజయ్‌పాల్, రాము, శ్యామల, అమ్మాజీ, రమాదేవి, సుశీల, రాయ్, సచివాలయ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

తాటిచెట్లపాలెం: సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు తెలిపారు. 45వ వార్డు ప్రశాంతినగర్‌లో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాయుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శెట్టిబలిజ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేలా సామాజిక న్యాయం చేశారన్నారు. జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, పార్టీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, గుత్తుల సుబ్రహ్మణ్యం, హరికృష్ణ, కడలి సుబ్బారావు, రాయుడు శివరామకృష్ణ, కె.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి విశాఖపట్నం సీతమ్మధారకు చెందిన దంగేటి రవి శంకర్, యమునల కుటుంబం రూ.లక్ష విరాళాన్ని అందించింది. అమ్మవారిని దర్శనానికి ఆదివారం ఇంద్రకీలాద్రికి వచ్చిన వారు ఆలయ అధికారులను కలిసి రూ.1,01,116 విరాళాన్ని అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు అర్చకులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు.

దేశానికి రాజ్యాంగమే సుప్రీం



మాట్లాడుతున్న కరుణరాజు

సీతంపేట: భారతదేశంలో రాజ్యాంగమే సుప్రీం అని, మరే గ్రంథం కూడా ప్రభావం చూపించలేదని స్టీల్‌ప్లాంట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఎస్.కరుణరాజు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా రామా టాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా ఆయన ప్రసంగించారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం అనేక దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఆయన గొప్పతనాన్ని ప్రపంచ దేశాలన్నీ అంగీకరించాయని చెప్పారు. ముందుగా ఎల్ఐసీ కూడలి నుంచి అంబేడ్కర్ భవన్ వరకు ర్యాలీ చేశారు. భారత్ బచావో వైస్ చైర్మన్ ఎం.ఎఫ్.గోపీనాథ్, ఏఎంఎస్ చైర్మన్ బొడ్డు కల్యాణరావు, జీవీఎంసీ సీసీపీ సురేష్‌కుమార్, డాక్టర్ జి.అర్జున, పి.విశ్వామిత్ర, టి.జయరాజు, జె.వి.ప్రభాకర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే అందరి లక్ష్యం



49వ వార్డు ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు



వైఎస్సార్‌సీపీలో చేరిన యువత, నాయకులతో కె.కె.రాజు, అల్లు శంకరరావు, వెంకటరావు

మద్దిపాలెం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కుటిల రాజకీయాలు చేసేవారిని తరిమికొట్టాలని పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పిలుపునిచ్చారు. 49వ వార్డు మసీద్ జంక్షన్ వద్ద జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ అల్లు శంకరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని, ప్రజలు తమ వెంటే ఉన్నారన్నారు. గతంలో కొంతమంది పాలకుల రాజకీయ స్వార్థం వల్లే ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడిపోయిందని, వైఎస్ జగన్ సీఎం అయ్యాక ఉత్తరాంధ్ర అభివృద్ధి జరిగిందన్నారు. ఉత్తరాంధ్ర ఆత్మాభిమానం, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు

వార్డు ఎన్నికల కార్యాలయ ప్రారంభం అనంతరం జనసేన, టీడీపీ నుంచి పెద్ద ఎత్తున యువత, వార్డులోని ఆత్మబంధువు సంఘం నుంచి టీడీపీ నాయకులు, కొత్తగా ఓటు హక్కు పొందిన యువత కె.కె.రాజు, అల్లు శంకరరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రతి ఒక్కరికీ వారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వీకేపీసీపీఐఆర్ చైర్మన్, ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, డైరెక్టర్లు ఎస్.రవికుమార్, ఐ.రవికుమార్, 49వ వార్డు సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

కళాకారుల గాత్ర సేవలు ప్రశంసనీయం

సీతంపేట: మెలోడి క్రియేటర్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో వెన్నెల్లో గోదారి అందం శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకుల ప్రసంశలు అందుకుంది. ఈ సందర్భంగా సంగీత విభావరిలో పాల్గొని తమ మధురమైన గానంతో అలరించిన గాయనీ గాయకుల అభినందన సభ ఆదివారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో జరిగింది. గాయనీ గాయకులను ముఖ్య అతిథి కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సాంస్కృతిక సంస్థల ద్వారా కళాకారులు చేస్తున్న సంగీత గాత్ర ధారణ సేవలను కొనియాడారు. నగరంలో మెలోడి క్రియేటర్స్ సంగీత సంస్థ కు ప్రత్యేక స్థానం ఉందని నిర్వాహకులను అభినందించారు. సంస్థ అధ్యక్షుడు సిహెచ్.వి.సత్యనారాయణ, కార్యదర్శి, ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, ఎం.వి.వి.సత్యనారాయణ, కొణతాల రాజు, ప్రభాకర్, మాధవ్, మస్తాన్‌రెడ్డి, ప్రసాద్, చీరాల ఉష గాయనీ గాయకులను ఆశీర్వదించారు. అతిథుల చేతుల మీదుగా గాయనీమణులు రిషిత, సత్యశ్రీ, గాయకులు అభినయ్, రాము, కన్నాలను ఘనంగా సత్కరించారు.



సన్మాన గ్రహీతలతో వంకాయల సన్యాసిరాజు, రాజశేఖర్ తదితరులు

సంగీతంతో మానసికోల్లాసం

సీతంపేట: పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అక్కయ్యపాలెంలోని స్వరాలయ సింగింగ్ స్టూడియోలో వివిధ జిల్లాలకు చెందిన గాయకులతో 'రాగాల పల్లకి' కలిసి పాడుదాం రా.. కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి రిటైర్డ్ వీసీ ఆచార్య వి.వీరయ్య మాట్లాడుతూ సంగీతం, సాహిత్యం మనిషికి ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని, స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. పాటలు పాడిన ప్రతి గాయకుడిని అభినందించారు. రచయిత కె.మురళీ మోహన్‌రాజు మాట్లాడుతూ వర్ధమాన గాయకులంతా ఒక చోట చేరి ప్రతిభ చూపడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో ఆదిత్యా ఈవెంట్స్ కూనా అనిల్‌కుమార్, గాయకులు పి.కృష్ణవేణి, రాహుల్ బాబు, లక్ష్మణ్‌రాజు, గాయకులు పాల్గొన్నారు.



సంగీత కార్యక్రమంలో పాల్గొన్న వివిధ జిల్లాల గాయనీ గాయకులు